


రచన: కాళీపట్నం

★

అత్తవారింటి నుంచి, చిట్టితోనూ పాపాయితోనూ పెద్ద ఆడుబిడ్డా దూరాన వుద్యోగం చేస్తున్న పెద్దబ్బాయీ చదువుకుంటున్న చిన్నవాడూ అంతా వస్తారు. నిస్తేజమయిన యిల్లు ఒక్కసారి కలకలలాడుతూ వెలుగుతుంది.

సాయంకాలం వేగిరం భోజనాలు పూర్తిచేసుకుందామని ప్రయత్నిస్తూనే ఆలస్యంగా భోజనాలు చేసి యింటినిండా పరచిన ప్రక్కల్లో వెచ్చగా కప్పుక పడుకొని చాలాకాలంకు కలిసిన యేకోదరులూ తల్లితండ్రులూ ఒకరితో ఒకరూ ఒకరు విడిచి ఒకరూ ఏవేవో 'తరగని సంగతులు' చెప్పుకుంటారు.

అవ్యక్తావస్తలో నిద్రపోయి చక్కని కలలు కంటారు.

తెల్లవారు జామున దూరాన దేవాలయంలోనుంచి సన్నాయిమీద మేలుకొలుపు పాట సన్నగా వినపడుతుంటే పెరట్లో దాసీమనిషి ఒకటొకటేచొప్పున కుంకుడుకాయలు 'దిబ్ దిబ్'మని చిదుగకొడుతుడే ముందుగా మేల్కొన్న పొరుగింటినుంచి, బిందె చెంబూ తాకుడువల్ల కలిగిన శబ్దం 'టంగ్...టంగ్'న వినపడుతుంటే వారగా తీసిన తలుపు సందులోంచి దొంగతనంగా ప్రవేశించిన చలిగాలి ముసుగులోకి కొంచంగా దూరి వింత అనుభవం కలిగిస్తుంటే ఆ సంవత్సరమే పెళ్లయి యింకా కాపురానికి పోని చిన్న ఆడుబిడ్డ వచ్చి "అన్నా! అక్కా! చిన్నన్నా! లెండర్రా! లెండర్రా! తలంటుకుందురుగాని, చిట్టీ! లేవే. లెండర్రా అమ్మ లెమ్మంటోంది తెల్లారిపోతోంది" అని మేల్కొలుపుతుంది.

గునుస్తూ గునుస్తూ చాలా కాలంకు మళ్ళా అమ్మచేత తలంటు పోయించుకుంటారు.

తూరుపు తెలతెలవారే వేళ—

చీకట్లు మిగిలిన తూరుపున పలుచని అరుణ కాంతులు కన్పించే వింతశోభ—

కుంకుడు పులుసు పడి కొద్దిగా ఎర్రవాడిన తెల్లని నల్లని కళ్ళల్లో అగపడుతుంటే—

రాత్రి మంచుకు తడివారిని ప్రకృతి సొగసు స్నానంచేసి మడిచిన తడి—తడి—తల కట్లలో అగపడుతుంటే.

ఉషఃకాల ప్రకృతి సౌందర్యం—

ప్రతీ వ్యక్తిలోనూ గోచరిస్తుంది.

తెల్లగా వెల్లవేసి రంగులు పూసి సుందరంగా అలంకరింపబడ్డ యిళ్లలో, శుభ్రంగా ఊడ్చి నీళ్ళు జల్లబడి రంగవల్లికలు తీర్చబడిన వాకిళ్లలో తెల్లని బట్టలు ఎత్తిపట్టుకుంటూ పిల్లలు సందడిగా తిరుగుతారు.

సాయంకాలం రంగురంగుల చీరకట్టి ఆరి నూనె వ్రాయబడని తలకట్లు సగంసగంగా అల్లి చేమంతి పువ్వులు బండి పువ్వులూ తురిమి తాంబూల రక్తిమతోడి పెదవులలోంచి చిరునవ్వులు చిలుకుతూ కాటుక కండ్లలోంచి ఆనందం వెదజల్లుతూ స్త్రీలు పాపలను వెంటబెట్టుకొని బారులుకట్టి పేరంటాలకు పోతుంటారు.


పరిచయం కలుగచెయ్యవలసిన

అవపరంలేని సిరా




జాబ్‌కో ఫౌన్ట్ ఇన్క్

# దోపిడీలు

రచన : కసుగాయ

బడా దోపిడీలనుగురించి వ్రాస్తే ఏకాలం ఎటు వస్తుందో అని పిల్లదోపిడీలు వివరిస్తున్నా!

పిల్లకాయ బుద్ధి కనిపెట్టకుండా తల్లిదండ్రులకు తెగనచ్చిన విద్యలో వాణ్ణి తోస్తారు. వాడి అభిరుచి, కుశలత, శ్రద్ధ ఏ శాఖలో మెరుస్తాయో తెలీక వాణ్ణి తమ స్కేలుతో కొల్చి కావలసినంత కత్తిరించుకున్నట్టు విద్యలోకి నెట్టుతారు వాడు కస్సుమని తెగబడితే పచ్చడి చేస్తారు.

కాగా, వాడికి ఆ ఫలానివిద్య రాదు. ఉన్నా సహజజ్ఞానం ఎదగడానికి త్రోవలేక తిరోగమిస్తుంది. వాడి జీవితం బొగ్గుకారులా ఆగిపోవచ్చు. దేశాన్ని ఎదగకుండా చేస్తుంది.

ఇంకో దోపిడి. ఆడపిల్లల్ని ఐదవక్లాసుతోనే మాన్పించడం. దీనికి ఆధారం—అమ్మాయిలకు విద్యలైసెన్సు 'నహీ' అనటం!

బుద్ధుల్లోకూడా ఆడా మగా భేదాలు అట్టే లేకపోవడంచేత ఆడబుద్ధికూడా కట్టుబాట్లను సహించక గట్లమీదికి పొర్లడానికి ఉరకవేస్తుంటుంది.

ముష్టివేసి, బిక్షకజాతిని సజీవంతో నిలపడం కూడ చిన్నదోపిడీ! మీరు తిట్టకముందే రెండు ముక్కలు! ఆ ముష్టివేసామంటే మన సంఘాల్లో దోచుకోనబడిన ప్రజలకు కులవృత్తి చూపి, ఆ జాతి లోకానికెందుకూ పనికిరాకుండా చేసామన్న మాట! చాలీచాలని ఆ ఎంగిలి ఆకుల్తో జీవిత ఉత్సాహం నశించి, నిస్పృహ—రేకెత్తి ఆందోళన నశిస్తుంది.

మనదేశంలో సరియైన ఒత్తిడిచేసి—ఎక్కువగా వ్యాసాలు వ్రాసి ప్రభుత్వాన్ని ప్రబోధించడం మాని—భిక్షకవృత్తిని పోషించడంగురించి—ఇది ఒక కులవృత్తిగా మారింది. భిక్షకుడులేని జాగా లేదిప్పుడు. దీని మూలంగా సోమరితనమూ—అలక్ష్యభావం తెగ పెరిగి ఊరుకుంటాయి. మానవత్వం నశించింది.

అంటే భిక్షం వేయకుండా కఠినత్వం చూపమని కాదు. మనదేశంలో ప్రజల్ని మాయ పుచ్చి దోపిడిచేయటాల్లో ఈ ముష్టి ఏర్పర్చి ఏర్పా మాన్పడం ఒకటి. చేయగలిగినవారు దీన్ని వ్రేళ్లతో ఊడపెరికివేయకపోతే లంచమిచ్చి ఈ దోపిడీని నిలిపారన్నమాట.

ఇంకా భర్త సౌఖ్యానికి దోచుకోవడం-భార్యకు పొరపాటున ఏదైనా ఉద్యోగం వస్తే భర్తను దోచుకోవడంలాంటివి పేరుగన్న దోపిడీలే. వీటన్నిటిని గురించి వ్రాస్తే దండయాత్రలు రావడం—నాకు తగిన చతురంగబలం లేకపోవడం. ఎందుకూ? గొడవ!

---

చిట్టిపాపలను కుర్చీలలో కూర్చోబెట్టి, భోగిపళ్లు పోస్తారు.

కొత్తగా దిగిన అల్లుళ్లను ఎదుర్కొని పలకరిస్తారు. మర్యాదలతో పనులన్నీ సందడిగా తొందరగా చేస్తుంటారు.

భోజనాలు పూర్తిచేసి సంతోషంగా సుఖంగా తృప్తిగా నిద్రపోతారు.

పండగ కానుక లందుకొని కొత్తబట్టలూ ఆభరణాలూ ధరించి—బడబడ ధ్వనులుచేసే క్రొత్త బట్టలతో ఆనందం చేతకొట్టుకొనే గుండెలతో పెద్దలను సమీపించి నూనె రాసి నున్నగా దువ్విన తలకట్టులతో అంగారు బొట్లతోడి శుభ్రమయిన ఫాలాలతో బిడియపు చూపులతోడి పెద్ద పెద్ద కండ్లతో ముద్దొచ్చే ముఖాలను వంచి వంగి నమస్కరిస్తారు.

ఆనందంతో గొంతులు మారి మతులు చెలించి యేసుని దీవించాలో మరిచి ఏదో దీవిస్తారు చివరకు.

క్రొత్తగా పెండ్లయిన కన్నెపిల్ల భర్తను దొంగతనంగా చేసే అప్పటి సంచలనంతో పరవశ అవుతుంది.

కాపురానికి యింకా పోని భార్య ప్రతినిముషం ప్రతి కదలికల్లోనూ రహస్యంగా తన ప్రేమను తెలియపరుస్తుంది భర్తకు.

సాయంత్రం గుంపులు గుంపులుగా చేరి ఆటలతోనూ మాటలతోనూ గడిపేస్తారు ఉత్సాహంగా.

రాత్రి భోజనా లయాక పడుకుంటే అప్పుడు చిన్నతమ్ముడు అంటాడు—దిగులుగా.

"అప్పుడే పెద్దపండగ వెళ్ళిపోయిందీ!"